

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 8 జనవరి 2026 పేజీలు 8


## జిల్లాలో దొంగతనాల నివారణకు
# ప్రత్యేక కార్యాచరణ

**దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులకు హెచ్చరిక**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో తరచూ దొంగతనాలు,చోరీలు, చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలో చోరీలు వంటి నేరాలకు పాల్పడుతున్న అలవాటైన నేరస్తులపై జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.జిల్లాలో గతంలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులందరినీ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి హాజరు పరచి కౌన్సిలింగ్ (మిగతా వార్త 2వ పేజీలో)

# కార్పొరేషన్‌గా నల్లగొండ మున్సిపాలిటీ..

- పట్టణంతోపాటు విలీన గ్రామాల పరిధితోనే కార్పొరేషన్
- కార్పొరేషన్ తో పెరుగనున్న డివిజన్లు, మారనున్న హద్దులు
- తెలంగాణ మున్సిపల్ చట్టం 2026 కింద బిల్లు
- బిల్లును ఆమోదించిన శాసనసభ, శాసనమండలి
- జిల్లా ప్రజలకు మరిన్ని మౌలిక సదుపాయాలు

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
నల్గొండ మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ గా అప్ గ్రేడ్ చేస్తూ తెలంగాణ శాసనసభ మంగళవారం బిల్లును ఆమోదించింది. జిల్లా కేంద్రమైన నల్లగొండ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. కార్పొరేషన్ గా మారడం వల్ల పట్టణానికి నిధులు రావడంతో పాటు మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నీలగిరి పట్టణం ఇక నగరం కానుంది. నల్గొండ మున్సిపాలిటీ కారొ్పరేషన్ గా మారుస్తూ శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టిన బిల్లును ఉభయ ంసభలు ఆమోదించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రవేశపెట్టిన తెలంగాణ మున్సిపాలిటీల మూడో సవరణ బిల్లు 20 26 ఆమోదం పొందడంతో నల్గొండ కార్పొరేషన్ ఏర్పడనుంది. దీనికి త్వరలోనే మున్సిపల్ చట్టం 2019లోని షెడ్యూలు-11కు సవరణ చేస్తారు. ఆ వెంటనే గెజిట్ నోటిఫికేషన్ ఉత్తర్వులను ప్రభుత్వం




విడుదల చేస్తుంది. మున్సిపాలిటీ కార్పొరేషన్ గా అప్ గ్రేడ్ కావడం వల్ల మెరుగైన పట్టణ పాలనకు అవకాశం ఏర్పడుతుంది. సమగ్రమైన ప్రణాళిక, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల, ప్రజారోగ్యం వంటి పురపాలక సేవలను సమర్థవంతంగా అందించేలా చర్యలు మెరుగుపడనున్నాయి. నల్గొండ కార్పొరేషన్ స్థాయికి పెంచడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు అధికంగా వస్తాయి. పట్టణ అభివృద్ధి పనుల కోసం సొంతంగా నిధులను సమీకరిం చుకునే వెసులుబాటు ఉంటుంది. అదేవిధంగా ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ విధానంలోనూ మార్పులు రావడంతో పాటు జిల్లా కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెరగనుంది. (మిగతా వార్త 2వ పేజీలో)

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు



- ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది
- వచ్చే ఏప్రిల్ లో మరో విడత రెండో విడత ఇస్తాం
- రామస్వామి గుట్ట వద్ద మోడల్ ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ నిర్మాణాలను మార్చి 31 లోగా పూర్తి చేయాలి
- రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** ఈ ఏప్రిల్ లో మరో విడత, రానున్న 2 సంవత్సరాలలో 2 విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదవాడికి పూర్తి భద్రత,భరోసా,ధైర్యాన్ని ఇచ్చే కార్యక్రమమే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమమని ఆయన అన్నారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం సమీపంలో రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో గృహ నిర్మాణాలను రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలేశ్వరం పేరుతో లక్ష కోట్లు కొల్లగొడితే ఆ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి విడతన 22500 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని తెలిపారు. రాజకీయాల కతీతంగా కులం, మతం, వర్గం పేరు అడగకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు వెచ్చించి ఇండ్లు కట్టిస్తున్నామని,ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల అసెంబ్లీలో తమ ఎమ్మెల్యేలతో పాటు, ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కూడా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారని, అదేవిధంగా గతంలో గృహ జ్యోతి కింద మంజూరు చేసిన ఇండ్లను పూర్తి చేయాలని ఇతర పార్టీల ఎంఎల్ఏలు కోరారని,వాటిని కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం కడితే కమిషన్ (మిగతా వార్త 2వ పేజీలో)

## కృష్ణ,గోదావరి జలాలలో తెలంగాణ
# నీటి హక్కులు సాధిస్తాం

- డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల,ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్,ఇరిగేషన్ కార్యాలయాల పనులను పరిశీలన..
- అర్థ శతాబ్దానికి పైగా సేవలు అందించేలా ప్రభుత్వ కార్యాలయాలు నాణ్యతతో నిర్మించాలి
- రూ.1.71 కోట్ల కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ
- 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఈనెల 8నుండి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ రూరల్,మేజర్ న్యూస్:** కృష్ణ,గోదావరి జలాలలో తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులు సుప్రీం కోర్ట్,కేంద్ర జల సంఘం,కేంద్ర ప్రభుత్వం వద్ద బలమైన వాదనలు వినిపించి సాధిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని రా స్వామి గుట్ట వద్ద అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ వద్ద బుధవారం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడినారు. అనంతరం పట్టణంలో రూ. 4.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రూ. 7.5 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణాలను,రూ. 8 కోట్లతో నిర్మిస్తున్న ఆర్ బి గెస్ట్ హౌస్ కమ్ షాపింగ్ కాంప్లెక్స్, రూ. 7 కోట్లతో చేపట్టిన నీటిపారుదల శాఖ కార్యాలయ పనులను పరిశీలించి అర్ధ శతాబ్దానికి పైగా సేవలు అందించేలా ప్రభుత్వ కార్యాలయాలు నాణ్యతతో నిర్మించాలని (మిగతా వార్త 2వ పేజీలో)

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

(మొదటిపేజీ తరువాయి)

వస్తుందని ఆలోచించింది తప్ప పేదవాడికి ఇండ్లు కట్టించలేదన్నారు.అంతేకాక గృహ నిర్మాణ శాఖను అస్తవ్యస్తం చేసిందని అన్నారు.పట్టణ పరిధిలో చేపట్టిన చేపట్టిన 2160 ఇందిరమ్మ హౌసింగ్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. రామస్వామి గుట్టలో చేపట్టిన ఇండ్లను అన్నింటిని ఈ మార్చి 31 నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చామని, గృహ నిర్మాణ పాలసీ ప్రకారం బహు పేదల నుండి ఇండ్లకు దరఖాస్తులను తీసుకొని మార్చి 31 లోపు వారికి ఇల్లు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. సంక్రాంతి లోపు లేదా ఈ నెలాఖరు నాటికి లబ్ధిదారులను గుర్తించి తుది జాబితా రూపొందించాలని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి ఇందిరమ్మ ఇండ్ల కాలనీ లో ఇండ్ల నిర్మాణాల పై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, గృహనిర్మాణ శాఖ అధికారులు,కాంట్రాక్టర్ తో సమీక్షంచారు. ముందుగా మంత్రి ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ మార్చి 31 నాటికి ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే క్షత్రస్థాయిలో పరిశీలించి మిగిలిపోయిన పనులన్నింటిని గుర్తించి పనుల పూర్తికి ప్రతిపాదనలు పంపించాలని, గృహ నిర్మాణాలతోపాటు, రోడ్లు, విద్యుత్, తాగునీరు, వంటి మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. మోడల్ ఇందిరమ్మ కాలనీ పూర్తికి ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పురోగతిని పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మిగిలిపోయిన పనుల పూర్తికి అవసరమైన అంచనాలను రూపొందించి పంపిస్తే ఈ నెల 15లోగా అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే పనులను విభజించి పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2012లో తాను గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హౌసింగ్ కాలనీ ని మంజూరు చేయించడం జరిగిందని, ప్రభుత్వ భూమి లేకపోయినప్పటికీ, దేవాదాయ శాఖ భూమి సుమారు 115 ఎకరాలను సేకరించి ప్రభుత్వానికి నిధులు చెల్లించి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 సంవత్సరాలలో పూర్తిగా పనులు



నిలిపివేసిందని, తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన, ప్రాధాన్య పథకాల కింద గృహ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కాలనీ తెలంగాణలోనే కాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా నిరుపేదలకు మోడల్ హౌసింగ్ కాలనీగా నిలుస్తుందని తెలిపారు. ఇందిరమ్మ కాలనీలో ఇళ్లకు మెరిట్ ఆధారంగా వెంటనే దరఖాస్తులను తీసుకోవాలని, నిరుపేదలు, ఇండ్లు లేని వారు,నూటికి నూరు శాతం అర్హత ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేలా ఇందిరమ్మ ఇండ్ల నియమ, నిబంధనలప్రకారం దరఖాస్థులు తీసుకోవాలని ఆయనజిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఇందిరమ్మ కాలనీలో ఇండ్ల నిర్మాణం తో పాటు, పాఠశాల ,అంగన్వాడి, హెల్త్ సెంటర్ ,కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్ వంటి మౌలిక సదుపాయాలన్ని కల్పిస్తామని తెలిపారు. హౌసింగ్ కాలనీ పూర్తికి ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కు పూర్తి సహకారం అందిస్తామని , నాణ్యతతో పనులు పూర్తి చేయాలని మంత్రి అన్నారు.రాష్ట్రంలో సన్న బియ్యంతో పాటు, ఇందిరవ్మం డ్లకు మంచి పేరు ఉందని అన్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ త్వరలోనే మట్టపల్లి దేవాలయానికి రానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మరెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ సెక్రటరీ గౌతం ,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ,ఎస్పీ నరసింహ, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి సిద్దార్థ్, ఆర్డీవో శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కృష్ణ,గోదావరి జలాలలో తెలంగాణ నీటి హక్కులు సాధిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఎలివేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు.షాదీ ముబారక్,కళ్యాణ్ లక్ష్మ చెక్కుల పంపిణీ స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని హుజూ ర్నగర్,మేళ్లచెరువు, చింతల పాలెం,మఠంపల్లి,పాలకీడునేరేడుచర్ల ,గరిడేపల్లి మండలాల రూ.1.71 కోట్ల రూపాయలు విలువ చేసే షాదీ ముబారక్,కళ్యాణ్ లక్ష్మ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు కొరకు ఈ నెల 8 నుండి పది రోజులు పాటు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని తదుపరి అధికారులు క్షత్రస్థాయి పరిశీలన చేసి అర్హులను గుర్తించి ఫిబ్రవరి నెలలో ప్లాట్స్ కేటాయించడం జరుగుతుందని,నా యొక్క 15 ఏళ్ల శ్రమకు ఫలితం త్వరలో దక్కబోతుందని తెలిపారు.అద్దె ఇంట్లో ఉంటున్న, స్థలం ఉన్నా లేకపోయినా, ఇల్లు లేని అర్హులందరికీ సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు ఎవరికీ ఒక్క పైసా ఇవ్వకుండా ఉచితంగా కేటాయిస్తామని తెలిపారు.పట్టణంలో 28 కోట్ల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మించానని, కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని జూన్ నాటికి పూర్తయి అందుబాటులోకి వస్తా యని, ప్రభుత్వ హాస్పిటల్ లో నూతన ఓపి బిల్డింగ్, సిటీ స్కాన్, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంకులను నిర్మించానని, జాబ్ మేళా ద్వారా హైదరాబాద్ నుండి 270 కంపెనీలు హుజూర్నగర్ పట్టణానికి తీసుకువచ్చి యువతకు 4500 ఉద్యోగాలు వచ్చేలా చేశానని, 40 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, 6 కోట్లతో ఐ టి ఐ కళాశాల నిర్మాణం ఇలా నియోజక వర్గంలో విద్యా,వైద్య, రోడ్లు, విద్యుత్, ఇండ్లు కనివిని రీతిలో నిర్మించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఇరిగేషన్ ఈ ఈ నాగభూషణం, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డిఈ రమేష్,తహసిల్దారులు, ఎంపీడీవో లు,సర్పంచులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

### -కళ్యాణ లక్ష్మ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే సామెల్

తిరుమలగిరి, మేజర్ న్యూస్: తిరుమలగిరి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మ, షాదీముభారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షమ పథకాలు అందుతాయని అన్నారు. రాష్ట్రములోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. ఉచిత బస్సు, 500 గ్యాస్ సెలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మ, షాదీముభారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, లాంటి ఎన్నో సంక్షమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బిఆర్ ఎస్ పార్టీ కి ఓటు ద్వారా బుద్ధి చెప్పారని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అని, కాంగ్రెస్ గెలుపే లక్ష్యం గా నాయకులు, కార్యకర్తలు,



సమన్వ యంతో పని చేయాలనీ సూచించారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ద్యేయంగా పని చేస్తున్నామని, నియోజకవర్గం ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, చెవిటి వెంకన్న యాదవ్, అభిషేక్ రెడ్డి, అంబేద్కర్,వీరేష్, జుమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, అబ్బాస్, వీరు నాయక్, సర్పంచ్ లు,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ గా నల్లగొండ మున్సిపాలిటీ..

(మొదటిపేజీ తరువాయి)

నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా మారిన వెంటనే ప్రస్తుతం ఉన్న పాలన వ్యవస్థలో మార్పులు చోటుచేసుకొని ఉన్నాయి. ప్రస్తుతం కమిషనర్ గా గ్రూప్-1 స్థాయి అధికారి ఉండగా, కార్పొరేషన్ లో ఐఏఎస్ అధికారిని నియమించే అవకాశం ఉంటుంది. దీంతో సమస్యలపై నిర్ణయాలు వేగంగా జరుగుతాయి. అయితే ప్రస్తుతం మున్సిపాలిటీలో 48 వార్డులు ఉండగా వాటి స్థానంలో 50 డివిజన్లు ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన తర్వాత కౌన్సిలర్ల స్థానంలో కార్పొరేటర్లు వస్తారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ స్థానంలో కార్పొరేషన్ లో మేయర్ ఉంటారు. గతంలో మున్సిపాలిటీలో ఏడు గ్రామ పంచాయతీలను విలీనం చేశారు.వాటితో కలుపుకొని నగరపాలక సంస్థగా ఏర్పడనుంది. మున్సిపాలిటీలో 2011 జనాభా లెక్కల ప్రకారం 1,90,261 జనాభా ఉండగా ప్రస్తుతం 2,43,615కు జనాభా పెరిగింది. నల్గొండ పట్టణంతో పాటు చర్లపల్లి మర్రిగూడ ఆర్జాలబావి శేషమ్మ గూడెం గంద వారి గూడెం మామిల్లగూడెం కేశరాజు పల్లి తదితర గ్రామాలు నల్గొండలో విలీనమయ్యాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు అతి సమీపంలో నల్గొండ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఘనంగా స్పోర్ట్స్ మీట్



నేరేడుచర్ల, మేజర్ న్యూస్ఃపీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల నందు పీఎంశ్రీ, మై భారత్ "స్పోర్ట్స్ మీటు ఘనంగా నిర్వహించి విజేతలకు మెడల్స్ ఫీల్డ్స్ మొమెంటోలు ప్రశంస పత్రాలు అందించారు వాలీబాల్, కబడ్డీ,కోకో,షటిల్, రన్నింగ్,తగ్గఫర్ తదితరఆటల్లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ముఖ్యఅతిథిగా హాజరై ఆటలు ప్రారంభించిన నేరేడుచర్ల పురపాలిక కమిషనర్ ఏ అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం మానసికోల్లాసానికి వ్యక్తిగత క్రమశిక్షణకు ఎంతో దోహదపడతాయని విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు శౌరి వెంకటేశ్వర్రావు నరసింహారావు అన్నపూర్ణ మాధవి నాగమణి అర్జున్ వెంకటరెడ్డి భానుమతి బికోజి రామ్మూర్తి బాలు జానయ్య శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు నగేష్ వినోద్ లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమం నిర్వహించి, నేరాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని,సమాజంలో గౌరవప్రదమైన, చట్టబద్ధమైన జీవితం గడపాలని వారికి సూచనలు ఇచ్చారు.జిల్లాలో నేరాలకు అలవాటుపడిన వ్యక్తుల కదలికలపై పోలీస్ శాఖ ఇప్పటికే ప్రత్యేక నిఘా బృందాలు, నైట్ పెట్రోలింగ్ టీములు, సీసీటీవీ నిఘా వ్యవస్థల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తరచూ నేరాలకు పాల్పడుతున్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులు తమ ప్రవర్తనను వెంటనే మార్చుకోకపోతే, ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ , రౌడీషీట్లు, బైండోవర్ కేసులు కఠిన చట్టాల కింద అరెస్టులు రిమాండ్ వంటి చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కఠినంగా హెచ్చరించారు. ప్రజల ఆస్తి, ప్రాణ భద్రతలకు ముప్పుగా మారే నేరస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షంచబోమని స్పష్టం చేశారు.అలాగే, దొంగతనాలకు పాల్పడే ముఠాలు, తిరుగుబాటు నేరస్తులు, అంతర్రాష్ట్ర నేరస్తులపై ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి వారి నెట్వర్క్ను పూర్తిగా ఛేదించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, సీసీటీవీ మెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పొరుగువారితో సమన్వయం ఉంచాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపిస్తే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్కు వెంటనే సమాచారం అందించాలని కోరారు.జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షంచడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నేరాలపై జీరో టాలరెన్స్ విధానంతో పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న వారు సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయాలని, అలాంటి వారికి పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహాయఉసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్పష్టం చేశారు.

# త్రాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటా

**మునుగోడు,మేజర్ న్యూస్:** ఊకొండి గ్రామానికి అవసరమైన మేరకు త్రాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని డిఈఈ సంధ్య హామీ ఇచ్చారు.మండలంలోని ఊకోండి గ్రామ ప్రజలు త్రాగునీటి కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ చేసిన విజ్ఞప్తి మేరకు బుధవారం ఆమె ఊకోండి గ్రామానికి చేరుకొని మిషన్ భగీరథ ట్యాంకులను పరిశీలించారు. ట్యాంకులకు వచ్చే నీటి పరిమాణాన్ని అబ్జర్వ్ చేయగా, మిషన్ భగీరథ పథకం ఏర్పాటు చేసిన రోజు నుండి ఇప్పటి వరకు గ్రామానికి 50 శాతం త్రాగునీరు కూడా అందడం లేదని అధికారులు నిర్ధారించారు.సమస్యను దృష్టిలో గ్రామానికి అవసరమైన త్రాగునీరు అందేలా వచ్చే సమ్మర్ వరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలగొని విజయలక్ష్మి సైదులు గౌడ్,ఏఈఈ సాయి చరణ్, గ్రామ సెక్రటరీ జానకి రాములు, ఉపసర్పంచ్ కట్టకుంట్ల మల్లేష్,



వార్డ్ మెంబర్లు బోయపెల్లి స్వాతి స్వామి గౌడ్, చందపాక రామకృష్ణ, నకిరికంటి శీను, బాసోజు ముత్యాలు, వాటర్ మాన్ లింగస్వామి, నరసింహతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్ను సోమవారం ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాయిని గూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ మంత్రిగారి సహకారం తో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షమ పథకాలను గడపగడపకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడికాటి నరసయ్య మాజీ ఎంపీటీసీ సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవధానం గుండు అశోక్ పేరా బోయిన వెంకటేశ్వర్లు లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఇంటినిర్మాణానికి సహకారం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన నిరుపేదరాలు అయిన కాశిమల్ల మంగమ్మకు ఉండటానికి గూడులేక పోవడం తో ప్రభుత్వం ఇటీవల మొదటి విడతలో ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేసింది.నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె కనీసం ఇల్లు కట్టుకునే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఇందిరమ్మ గృహానికి స్లాబ్ కు 50 బస్తాల సిమెంటును బహుకరించి దాతృత్వం చాటుకున్నారు. దీంతో ఆమె సిమెంట్ ఇప్పించిన మందుల బీరప్పకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దండు లింగయ్య, వార్డు సభ్యులు అద్దంకి భారతమ్మ, చింతపల్లి సుశీల, వల్లూరు నరేష్, దెందే అండాలు, అరెకంటి పాపయ్య, అద్దంకి సుమన్, అద్దంకి వెంకన్న, గొట్టేముక్కల శివ, చింతపల్లి సాగర్, దేందే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఫార్మర్ రిజిస్ట్రీ,ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ గూడపూర్ సర్పంచ్ నన్నూరి భూపతి రెడ్డి కోరారు.బుధవారం మండలంలోని గూడపూర్ గ్రామంలో రైతులు యూరియా గురించి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం యాప్ ఏర్పాటు చేయడం వల్ల రైతులు ఇంటి వద్ద నుండి బుకింగ్ చేసుకుని ఎరువులను ఇబ్బంది లేకుండా వాడుకోవచ్చని రైతులకు వివరించారు. యూరియా ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించారు.ప్రయోగపూర్వకంగా ఏ విధంగా బుక్ చేసుకోవాలని రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి మాధగొని నరసింహ ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవడం వలన కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేస్తున్నారు కాబట్టి ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఖమ్మంపాటి నిర్మల నరసింహ, వార్డు సభ్యులు మేడిపెద్దులు, జిట్టగోని నరసింహ, రాజు, వినయ్ కుమార్, దెందే మ ల్లేష్ , దేశిడి నరసింహ, యాదయ్య,సత్తయ్యలక్ష్మమ్మ, పార్వతమ్మ,ు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వారికి ఎలాంటి సంబంధం లేదు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన అయితగోని సైదులు, అన్నం శ్రీశైలం అనే వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటూ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రచారం చేయడం జరిగింది అని కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి ఆరోపించారు.బుదవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా వేరే పార్టీకి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమని చెప్పుకుంటున్న వీరికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదనీ, వీరిని మండల కాంగ్రెస్ పార్టీ సూచన మేరకు సస్పెండ్ చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య, ఉపసర్పంచ్ మందుల అంజయ్య, వార్డు సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత త్రాగునీటిని అందించడమే లక్ష్యం

చౌటుప్పల్,మేజర్ న్యూస్:



గ్రామ ప్రజలకు సురక్షత త్రాగునీటిని అందించినది ప్రధాన లక్ష్యం అని ఖైతాపురం సర్పంచ్ ఎల్మ రామలింగేశ్వర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధి ఖైతపురం గ్రామపంచాయతీలో దివిస్ యాజమాన్యం సహకారంతో 9.73 లక్షల వ్యయంతో త్రాగునీటి శుద్ధి కేంద్రము, భవనానికి శంకుస్థాపన సర్పంచ్ రామలింగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు నుండి ఉపశమనం కలిగించి,గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న దివిస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పేరుమల్ల లింగస్వామి,వార్డు సభ్యులు మమత,నాగరాజు, అలివేలు, చింటూ స్వప్న, ఉపేందర్రెడ్డి, ముత్తమ్మ,పంచాయతీ కార్యదర్శి అనూష, మాజీ సర్పంచ్ యాదయ్య,దివిస్ ప్రతినిధులు బి గోపి, జే శివకృష్ణ పాల్గొన్నారు.

## అనంతారం బ్రిడ్జిపై ప్రయాణం సులభతరం



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం గ్రామములోని బ్మిరు వాగు పై నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో హైదరా బాద్ నుండి ఖమ్మం, భద్రాచలం వెళ్లే ప్రయాణికులకు ప్రయాణం సులభతరం అయ్యింది.ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపర్చే దిశగా మరో కీలక ముందడుగు పడింది. గౌరెల్లి జంక్షన్ నుండి వలిగొండఉతిరుమలగిరిఉతొర్రూర్ మీదుగా భద్రాచలం వెళ్లే జాతీయ రహదారి 930 (ఙ) నిర్మాణంలో భాగంగా, యాదాద్రి భువనగిరి జిల్లాఉసూర్యాపేట జిల్లా సరిహద్దులోని అనంతారం వద్ద ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన నూతన వంతెనను పూర్తిస్థాయిలో ప్రయాణికుల వినియోగంలోకి తీసుకువచ్చారు.ఈ బ్రిడ్జి ప్రారంభంతో ఇరుజిల్లాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కాగా, వర్షాకాలంలో ఎదురయ్యే రవాణా అవరోధాలకు శాశ్వత పరిష్కారం లభించింది. హైదరాబాద్ గౌరెల్లి జంక్షన్ నుండి వలిగొండఉతొర్రూర్ మార్గంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు జాతీయ రహదారి విస్తరణ జరగడంతో ఖమ్మం జిల్లా వాసులకు హైదరాబాద్కు చేరుకోవడం తక్కువ దూరం, తక్కువ వ్యయ, ప్రయాసలతో సాధ్యమవుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నూతన వంతెనతో పాటు జాతీయ రహదారి అభివృద్ధి పనులు పూర్తయ్యడంతో వాణిజ్య రవాణాకు ఊతం లభించనుండగా, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు, అత్యవసర సేవలు, పర్యాటక రంగం కూడా మరింత అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

దేవరకొండ, మేజర్ న్యూస్:



దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం పరిధిలోని బ్రిడ్జితాండలో ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు స్థానిక సర్పంచ్. మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ స్థానిక నాయకులు. మరియు వార్డు సభ్యులతో కలిసి బుధవారం భూమి పూజ చేశారు ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, వార్డు సభ్యులు స్నేహ వినోద్, ముడవత్ దాసు,. నాగరాజు, కిషన్, సంతోష వెంకట్. సునీత బద్దు. లక్ష్మ ప్రశాంత్,కాంగ్రెస్ నేత వడిత్య సేవ్య నాయక్. తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమార్




**కోదాడ, మేజర్ న్యూస్‌:** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఉమార్ అన్నారు. రోడ్డు భద్రత మహోత్సవంలో భాగంగా  బుధవారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో డ్రైవర్లు, యజమానులకు మరియు తేజ పాఠశాలలో విద్యార్థులకు  అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలనుతూచా తప్పక పాటించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలి తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలకు అనుగుణంగా ట్రాఫిక్ నియమ నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా పలు రకాల చట్టాలను వివరించారు.మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్  షేక్ జిలాని మాట్లాడుతూ డ్రైవర్లు అతివేగాన్ని నియంత్రించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. లారీ యజమానులు తమ వాహనాల ఫిట్నెస్ విషయంలో రాజీ పడకూడదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ సోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తునాం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి,లారీ అసోసియేషన్ జానీ, సమ వెంకటరెడ్డి, పెద్ది చంద్రమౌళి, గుండపునేని నాగేశ్వరరావు, విలాస కవి నరసరాజు, పెద్ది అంజయ్య పాఠశాల యాజమాన్యం సంతోష్ కుమార్, జానకి రాములు, సోమ నాయక్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం



**చిలుకూరు, మేజర్ న్యూస్‌:** చిలుకూరు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్లుకు సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కు బి ర్ ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ తో స్వాగతం పలికారు. ఈ ర్యాలీ స్థానిక జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పోలవాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, రాజకీయాలలో గెలుపోటములు సహజమని, వాటిని సవాళ్గా తీసుకొని ముందుకు సాగాలని, దుశ్చర్యలకు పాల్పడితే రాజకీయంగా అంతం తప్పదని, ప్రజల తీర్పును గౌరవించిన వారు మరోసారి ప్రజల చేతిలోనే కఠిన శిక్షలకు గురవుతారని అన్నారు. గత పది సంవత్సరాలుగా  బిఆర్ఎస్ పార్టీని ఉపయోగించుకొని పార్టీని ప్రజలను మోసం చేసి వెళ్లిపోయిన నాయకులకు ఇప్పటికే ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని, రానున్న రోజుల్లో మరింత బుద్ధి చెబుతారని ఇలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో మళ్లీ బి ర్ ఎస్ గడప తొక్క నిచ్చే పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. బి ర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, వచ్చే ఎన్నికలలో కచ్చితంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులే లేరని ఎద్దేవ చేసిన పార్టీలకు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ సాధించిన ఘన విజయాలు గట్టి గుణపాఠం చెబుతాయని, అమలకు నోచుకోని హామీలతో కోదాడ నియోజకవర్గంలో గెలుపొందిన ఎమ్మెల్యే, స్థానిక సంస్థల ఎన్నికలలో తమ అభ్యర్థులను గెలిపించాలని ఎంత ప్రచారం చేసినప్పటికీ ప్రజలు మెజార్టీ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన, అభ్యర్థులను గెలిపించడం ద్వారా నియోజకవర్గంలో పార్టీ బలం ఎంతదిడో మరోసారి నిరూపించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్‌లు వార్డు మెంబర్లకు,పార్టీ శ్రేణులు,కార్యకర్త లను ఆయన సన్మానించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామానుజ చారి, ఉప సర్పంచ్ బెల్లం నాగయ్య,మండల పార్టీ కార్యదర్శి అంబాల రాంబాబు, మాజీ జడ్పిటిసి బట్టు శివాజీ నాయక్, మాజీ ఎంపీపీ కొండ అన్నపూర్ణ,మండల పార్టీ నాయకులు అంజయ్య, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పుర ఎన్నికల శిక్షణ-అవగాహన సమావేశం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రాల్లోని పురపాలిక సంఘ కార్యాలయంలో పురపాలిక ఎన్నికల అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు ,బిఎల్వో, ఆర్పి లు,పుర అధికారులు తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి పుర ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, పుర కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి  పాల్గొని అవగాహన కల్పించారు. పురపాలికముసాయిదా ఓటర్ జాబితాలో క్షత్రస్థాయిలో వచ్చే సమస్యలను వివరిస్తూ,సందేహాలనుఆర్డీవో నివృత్తి చేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల నిర్మాణ బాధ్యతను బాధ్యతయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి రాజకీయాలకతంగా పనిచేసే ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని పుర కమిషనర్ కోరారు.సమావేశంలో మేనేజర్ డి శ్రీధర్ రెడ్డి, ఆర్వో అంజయ్య, ఆర్ఐ దీప, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, సానిటారి ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఈఈ రేణు కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రపతి సమక్షంలో కూచిపూడి నృత్య ప్రదర్శనకు బడుగు నిఖిత ఎంపిక



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది టూర్ లో భాగంగా త్వరలో ఏర్పాటు చేసే సమావేశంలో రాష్ట్రపతి ముందు తన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రదర్శించేందుకు  పోచంపల్లికి చెందిన కుమారి బడుగు నిఖితకు అవకాశం దక్కినట్లు తండ్రి బడుగు శివశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ లో జరుగుతున్న  రిహార్సల్స్ కార్యక్రమంలో ఆమె ప్రదర్శించిన అద్భుతమైన కూచిపూడి నృత్య కేళి విన్యాసాన్ని ప్రత్యక్షంగా ఢిల్లీ నుంచి రాష్ట్రపతి అధికార ఘనం చూసి ప్రశంసిస్తూ కొనియాడుతూ అవకాశం ఇస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్లు నాణ్యంగా ఇవ్వాలి



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్ షెడ్ ను బుధవారం తనిఖీ చేసిన  ఎంఆర్‌టిడి ఇ  ఎస్.జ్యోతి కుమార్, అనంతరం విద్యుత్ శాఖ నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని, ఆయన మాట్లాడుతూ రైతులకు తక్షణ ఉపశమనం అందించడానికి కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్‌లు 24 గంటలలోపు మార్చేలా చూడమని, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులను వేగవంతంగా చేపట్టమని తెలిపారు, సంబంధిత అధికారులతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ షెడ్‌లను సందర్శించి వాటి నిర్వహణ ను పరిశీలించారు, కార్యక్రమంలో  ఎం ఆర్ టి ఎడి ఇంద్రారెడ్డి, ఎం ఆర్ టి ఎఇ పార్వతి, ఏడి రాము నాయక్, ఎఇ  వికాస్, నడిగూడెం సబ్ ఇంజనీర్ బిక్షపతి, మోతే  ఎఇ శాంతి , జేఎల్ఎం హరీష్,ఎ ఎల్ ఎం నరేష్, శ్రీను కొండ రామకృష్ణ  పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖాన 24/7 వైద్య సదుపాయం




**మునగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 11 నుంచి 17 వరకు వారం రోజులు పాటు 24 గంటల వైద్య సదుపాయం అందిస్తున్నట్లు డాక్టర్ రవీందర్ బుధవారం తెలిపారు. 65 నెంబర్ జాతీయ రహదారి వెంట ఉన్న మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో  జిల్లా వైద్యాధికారి పి. వెంకటరమణ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ  సందర్భంగా మునగాల హాస్పిటల్ లో 24 /7 లో తమ సిబ్బంది వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఇట్టి వైద్య సేవలను ఆంధ్ర వెళ్తున్న ప్రయాణికులు, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చిలుకూరు ఎస్ఐగా హనుమాన్ నాయక్



**చిలుకూరు, మేజర్ న్యూస్‌:** చిలుకూరు నూతన ఎస్సైగా హనుమాన్ నాయక్ ను నియమిస్తూ మంగళవారం ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆయన చిలుకూరు స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. ఇప్పుడు అదే స్టేషన్ కు ఎస్సైగా రావడం పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్, హుజూర్నగర్ జైలులో కస్టోడియల్ డెత్ కావడంతో మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు డిజిపి ఆదేశాలతో, కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగం ను సస్పెండ్ చేయటంతో పాటు, చిలుకూరు ఎస్ఐ గా పనిచేస్తున్న సురేష్ రెడ్డిని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. అప్పటినుంచి చిలుకూరు ఎస్ ఐ పోస్ట్ ఖాళీ కావడంతో ప్రస్తుతం కోదాడ టౌన్ ఎస్ ఐ బాధ్యతలు నిర్వహిస్తున్న హనుమాన్ నాయక్‌ను చిలుకూరు పోలీస్ స్టేషన్‌కు  బదిలీ చేశారు. తనపాత పోలీస్ స్టేషన్ కు ఎస్ఐగా రావటం తనకు ఎంతో గర్వకారణమని మండల శాంతి భద్రతల కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. హనుమాన్ నాయక్ కు పలువురు అభినందనలు తెలిపారు.

# హెల్మెట్ వినియోగంతో ప్రాణానికి రక్ష

## హెల్మెట్ ఉంటేనే పెట్రోల్
## నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలి
## మిర్యాలగూడ రూరల్ సిఐపి.ఎన్.డి. ప్రసాద్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డుభద్రతమాసోత్స వాలలో భాగంగా బుధవారం మిర్యాలగూడ రూరల్ సిఐ ఆధ్వర్యంలో నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమాన్ని పకడ్బం దీగా అమలు చేసేందుకు గాను వేములపల్లి మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ రూరల్ సిఐ పి.ఎన్.డి. ప్రసాద్ మీడియాతో మాటా ్లడుతూ నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధన ను మిర్యాలగూడ రూరల్ సర్కిల్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకులలో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే సర్కిల్ వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వా హకులు, సిబ్బందికి ఈనిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇచ్చామని ఆయనచెప్పారు.ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూకౌన్సెలింగ్ కార్యక్రమాలునిర్వహించామని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్ర మాదాలలో ద్విచక్ర వాహన దారులే అధికంగా ప్రాణాలు కోల్పో తున్నారన్నారు.ముఖ్యం గా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని, ఈనేపథ్యంలోరోడ్డుప్రమాదా లను తగ్గించడం,ప్రజలప్రాణాల ను కాపాడడం ప్రధాన లక్ష్యం గా జిల్లా ఎస్ పి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ప్రతిద్విచక్రవాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును దృష్టి లో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ప్రజల సహకారం ఉంటేనే రోడ్డుభద్రత సాధ్యమవుతుందని, అందరూ చట్టాలను గౌరవిస్తూ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను తాము కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి , వేములపల్లి ఎస్ఐలు కృష్ణయ్య వెంకటేశ్వర్లు తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మేడారం గ్రామం నేరేడుచర్లతేది బుధ వారం రోజున ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. మేడారం పరిసర ప్రాంత రైతులు పశుపోషకులు పాల్గొని పశువులకు చికిత్స చేయించుకొని పశు వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఇట్టి శిబిరములో వెటర్నరీ డాక్టర్లు శ్రీ జే. నరేశ్ బి.రవి ఎన్. శ్రీకాంత్ ఏ వెంకన్న పాల్గొని పశువులకు గర్భాశయ సమస్యలకు, నులిపురుగులకు చికిత్స చేసి మందులు పంపిణీ జరిగినది. ఇట్టి కార్యక్రమములో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మ నరసింహ రావు వైస్ ఛైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి సభ్యులు నల్లమల్ల రాకేశ్ మేడారం సర్పంచ్ పారెపల్లి సత్యనారాయణ ఉప సర్పంచి పెద్ది సైదులు వార్డ్మెంబర్లు,గోపాలమిత్ర సభ్యులు, నేరేడుచర్లవ్యవసాయ మార్కె ట్ కమిటీ కార్యదర్శిసన్నీ పర్యవేక్షకులు సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ




**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** సూర్య తెలుగు దిన పత్రిక నూతనసంవత్సరం 2026 క్యాలెండర్ ను బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో మిర్యాలగూడ రూరల్ సిఐ పి ఎస్ డి ప్రసాద్ చేతులమీదుగాఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సూర్య దినపత్రిక పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో సూర్య దిన పత్రిక ముందుందన్నారు. బడుగు బలహీన కార్మిక కర్షక సబ్బండ వర్గాల సంక్షమం, సమస్యల పరిష్కార మార్గం కోసం సూర్య దినపత్రిక అంకితభావంతో ముందడుగు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్య తెలుగు దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాడ్గులపల్లి ఎస్ ఐ లు వెంకటేశ్వర్లు కృష్ణయ్య తో పాటు సూర్య దినపత్రిక మిర్యాలగూడ ఆర్ సి ఇంచార్జ్ షేక్ మౌలాలి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు షేక్ రసూల్ ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు విలేకరులు చిట్యాల సైదులు శ్రీనివాస్ రాజు రవి అఖిల్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## పెంటయ్య కుటుంబానికి పరామర్శ



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో సీపీఐ రాష్ట్ర నాయకుడు, గోదా శ్రీరాములు సోదరుడు ,గోదా పెంటయ్య (సత్యనారాయణ) మృతిచెందడం తో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పెంటయ్య కుటుంబాన్ని పరామర్శించారు.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని సుడుగు శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,గారి మాతృమూర్తి సుడుగు పుష్పమ్మ గారు మృతి చెందగా వారికి కుటుంబ సభ్యులను లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు.

## వీధిలైట్లను బాగు చేయించాలి



**చింతపల్లి,మేజర్ న్యూస్:** సాగర్ హైవే గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లో వీధిలైట్లను వెంటనే బాగు చేయించాలని గోడకొండ్ల గ్రామ ప్రజలు అన్నారు. ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి సమయంలో డివైడర్ దాటే టైం లో మరియు ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోయిన నెలలో ఒక వ్యక్తి బైక్ ఢీకొనడంతో చనిపోయాడు. గత రెండు రోజులుగా మర్రిగూడ రోడ్డు పోయే చౌరస్తా, ఉడిపి హోటల్, మాల్ బస్టాండ్ , హెచ్పి పెట్రోల్ పంప్ . సాగర్ హైవేపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా మండల అధికారులు, గ్రామ సెక్రటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే కలిగ చేసుకొని వాటిని వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు కోరారు.అదేవిధంగా అతివేగంతో వెళ్లేవాహనాలను, మైనర్లు నడిపే వాహనాలను వెంటనే పట్టుకొని పోలీసులు శిక్షంచాలని వారు కోరారు.

## ఒకేషనల్ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో బ్యూటిషన్, ఐటీ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు పారిశ్రామిక క్షేత్రసందర్శన లో భాగంగా విద్యార్థులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం ఆధ్వర్యంలో పట్టణంలోని గ్రీన్ ట్రెండ్స్ బ్యూటీ పార్లర్ సందర్శించినారు. అందులో విద్యార్థులకు మేకప్ సంబంధించిన పరికరాలు, మెటీరియల్ వినియోగించడాన్ని ప్రత్యక్షంగా చేసి అవగాహన కల్పించడం జరిగింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి ఐటీ హబ్ను సందర్శించి, టాస్క్ మేనేజర్ తో చర్చించి ప్రత్యక్షంగా కంప్యూటర్ కమ్యూనికేషన్ విషయ పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఒకేషనల్ కోర్స్ ఉపాధ్యాయులు సరిత, విజయలక్ష్మ, పద్మావతి, ఖాజా మియా, వేణు కుమార్, సక్రు, సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సుధాకర్



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పులికంటి సుధాకర్ ని ఎన్నుకున్న సందర్భంగా నేరేడుగొమ్ము కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్కారం చేసి అభినందించారు.ఈ సందర్భంగా తన ఎన్నికకు సహరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ కి,మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య కి,21 గ్రామ పంచాయతీల సర్పంచులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేసిన నేరేడుగొమ్ము మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులికంటి సుధాకర్.ఈ యొక్క కార్యక్రమంలో పందిరిగుండు తండ సర్పంచ్ శ్రీను నాయక్, జోడుబావి తండ సర్పంచ్ మంజునాథ్,బచ్చపురం సర్పంచ్ బాబురాం నాయక్,నేరడుగొమ్ము ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను, మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య,గడ్డం వెంకటయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకరయ్య, శేఖర్,వెంకటయ్య,నాగార్జున, ముత్యాలు,సాయన్న,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి



**రాజపేట,మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని రాజపేట మండలంలోని నెమిల గ్రామ సర్పంచ్ పులి రాజు కోరారు. బుధవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్దే ధ్యేయంగా ప్రణాళికలు రూపొందించనున్నట్లు వివరించారు. అనంతరం వివిధ అంశాలపై పంచాయతీ పాలకవర్గం పలు తీర్మానాలు చేసింది. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ మార్క శివా, పంచాయతీ కార్యదర్శి జమీల్, మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన

## రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటిఐ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని బుధ వారం మంత్రి పర్యవేక్షించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏటీసీ ద్వారా అందించే శిక్షణలో ఆటోమేషన్, రొబోటిక్స్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 3డి లెజర్ ప్రింటింగ్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ లాంటి ఆధునిక కోర్సులు ఉన్నాయని 2025-26 సంవత్సరం లో 172మంది విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారని వారందరికీ నైపుణ్యాలు నేర్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో రోబోటిక్స్ లో శిక్షణ తీసు కుంటున్న లింగగిరి గ్రామానికి చెందిన శ్రీలత,మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ లో శిక్షణ తీసుకుంటున్న రాయనిగూడెం గ్రామానికి చెందిన ఉషారాణి, శ్రావణి లతో మాట్లాడినారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్న ప్రతి ఒక్కరికి శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగం కల్పించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో త్రాగునీటి వసతి,టాయిలెట్స్ ఏర్పాటు, రవాణా సదుపాయం కల్పించేందుకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని మంత్రి ప్రకటించారు.రూ.6 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి నాణ్యత పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసి , జూన్ నాటికి తరగతి గదులు నిర్వహించేలా అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కే నరసింహ, ఏటీసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ రెడ్డి, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** యాదగిరిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగదిని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ఈ వంటగది ద్వారా మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్థవంతంగా అమలవుతుంది. పాఠశాల భద్రత, సౌకర్యాల దృష్ట్యా త్వరలోనే పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసు కుంటాం. అలాగే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాల కోసం స్టేజీ నిర్మాణం కూడా చేపడతాం. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. భోజన నాణ్యతపై అధికారులతో మాట్లాడి, విద్యార్థు లకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పలువురి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు.

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..

### సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ అనుచిత వాఖ్యలను ఖండిస్తున్నాం

### మా ముఖ్యమంత్రి కి నైతిక విలువ ఉంది..

### కాబట్టే జైల్లో ఉండాల్సిన మీరు బయట ఉన్నారు

### కేటీఆర్ పై ఎమ్మెల్యే సామెల్ మండిపాటు



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రములోని రైతులకు సాగు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం కొడకండ్ల లోని బయ్యన్న వాగు స్టేజ్ఉ2 ద్వారా ఆర్.డి.ఆర్ ఎస్సారెస్పీ కాలువలో నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం లోని పంటలకు జీవం పోసినట్లు ఉంటుందని అన్నారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, చివరి ఎకరం వరకు నీరు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.నీటి విడుదలతో నియోజకవర్గ రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. సాగునీరు రావడంతో పంటలపై ఆశలు పెరిగాయని రైతులు పేర్కొన్నారు. నిన్న జనగాం సభలో సీఎం రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ పై కేటీఆర్ అసభ్య పదజాలం ఉపయోగించారని ఇది తగదన్నారు.కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో జాగ్రత్తగా మాట్లాడు అని హెచ్చరించారు.మీ బతుకులు ఏంటో సీఎం రేవంత్ రెడ్డి కి తెలియంది కాదని,మా ముఖ్యమంత్రి కి నైతిక విలువ ఉంది.. కాబట్టే జైల్లో ఉండాల్సిన మీరు బయట ఉన్నారు.నీకంటే ఎక్కువగా మీ నాన్న మీద మాకు గౌరవం ఉంది ఆ గౌరవాన్ని నువ్వు కాపాడుకో,మేమే గనుక నోరు తెరిస్తే నువ్వు బయట ఉండలేవు తీవ్రంగా హెచ్చరించారు.మరో సారి సీఎం రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ పార్టీ పై అసభ్య పదజాలంతో మాట్లాడితే అడుగడుగునా వెంటాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, మాజీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, అభిషేక్ రెడ్డి,అంబేద్కర్,కందుకూరి లక్ష్మయ్య, వీరేష్, జుమ్మిలాల్, వీరు నాయక్, సర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# రూ.10వేలు ఆర్థిక సహాయం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కెట్పల్లి మండలం చెర్వు గట్టు గ్రామానికి చెందిన గోలిపుషమ్మ కొడుకు గోలి రామలింగయ్య గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆకాలా మరణం చెందడం జరిగింది. బుధవారం రామలింగం మృత దేహానికి పూల మాల వేసి నివాళి అర్పించినారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం పదివేలు రూపాయలు చేసిన చెర్వుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఈ కార్యక్రమంలో రేగట్టే నవీన్ రెడ్డి ,మాజీ ఛైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి,గ్రామ శాఖ అద్యక్షుడు వారాల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, రేగట్టే నర్సింహ రెడ్డి, దొడ్డి యాదయ్య పంతులు,మల్గ శంకర్,కూకుట్ల చంద్రయ్య,కూకుట్ల గణేష్, వార్డు సభ్యులు కూకుట్ల శ్రీకాంత్,వంటెపాక శిరీష్, శివ,గడుసు శ్రీనివాస్ రెడ్డి, చీర లింగయ్య, దొడ్డి నర్సింహ,బాలెం జంగులు,మిట్ట వెంకట్ రెడ్డి, గౌరీదేవి లక్ష్మయ్య,కటిక లింగయ్య,బండ వెంకన్న,మందుల నర్సింహ,గౌరీదేవి రాజు, వంటెపాక శేఖర్, నామ శంకర్,కట్ట రాంబాబు,బీంపాక శంకర్,కట్ట సాయి, పాల్గొన్నారు.

# ఎంపీడీవోకి సన్మానం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండలంలోని పలివెల గ్రామానికి నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్,వార్డు సభ్యులు బుదవారం మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డినీ మండల పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నూతనంగా పాలక వర్గ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలనీ కోరారు.అనంతరం ఉప సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ పంచాయతీకి సంబంధించిన పలు విషయాలు చర్చించగా, జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు విచారణ చేపట్టి పూర్తి స్థాయి నివేదికను పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు,వార్డు సభ్యులు బత్తుల వెంకన్న, ఆనగంటి కృష్ణ, బత్తుల ప్రవీణ్, గోసుకొండ మల్లేష్, నాయకులు కొండూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నిత్య కళ్యాణం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మనరసింహస్వామి వారి క్షత్రంలో బుధవారం వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారు లు గర్భాలయంలోని మూలవర్లను మేల్కొల్పి నిత్యారాధనలకు శ్రీకారం చుట్టారు. బిందె తీర్థం బాలభోగం నివేదించారు. కవచమూర్తులకు సువర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. వేదమంత్ర పటనాలతో అష్టోత్తరం, స్వర్ణ పుష్పారాధన పర్వాలు కొనసాగించారు. అష్టభుజ మండపంలో శ్రీ సుదర్శన నరసింహ హెూమం, శ్రీ లక్ష్మనరసింహస్వామి కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై కళ్యాణమూర్తులను సాయంత్రం అలంకార జోడు సేవల ఊరేగింపు తతంగాలను నిర్వహించారు. దర్బార్ సేవొత్సవం చేపట్టారు. రాత్రి స్వయంభులకు ఆరాధన సహస్రనామార్చన జరిపారు.

# డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో బుధవారము టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ లను మండల విద్యాధికారి ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ పోచంపల్లి జిహెచ్ఎం ఎడెల్లి కృష్ణయ్య ,జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హెచ్ఎం శ్రీదేవి ,టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అంజయ్య, శంబులింగారెడ్డి, వెంకటేశ్వర్లు, దారా జ్యోతి, స్వర్ణలత, కోట్ల కృష్ణ తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కసరత్తు.. రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు

### తిరుమలగిరి చైర్మన్ పీఠంపై బీసీ నేతల దృష్టి
### మున్సిపల్ చైర్మన్ పీఠం రిజర్వేషన్ పై నాయకుల ఉత్కంఠ
### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకుల సందడి



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తిరుమలగిరిలో రాజకీయ వాతావరణం రోజు రోజుకు వేడెక్కుతోంది. ఎన్నికల కసరత్తు అధికారికంగా ప్రారంభం కాకముందే ఆశావాహులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ పీఠం రిజర్వేషన్ ఎవరికి కేటాయిస్తారన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.ప్రస్తుతం చైర్మన్ పీఠం బీసీ వర్గానికి రిజర్వ్ అవుతుందన్న ప్రచారం జోరుగా సాగుతుండటంతో, బీసీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు రంగంలోకి దిగుతున్నారు. ఇప్పటికే పార్టీ పెద్దలతో సంప్రదింపులు,నియోజకవర్గ స్థాయి నేతల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు మొదలుపెట్టారు. గ్రామాలు, వార్డుల వారీగా సామాజిక సమీకరణలను అంచనా వేస్తూ వ్యూహాలు రచిస్తున్నారు. మరోవైపు, రిజర్వేషన్లపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉండటంతో ఆశావాహులంతా ఎదురుచూపుల్లోనే ఉన్నారు. రిజర్వేషన్ ఖరారైన వెంటనే రాజకీయ సమీకరణలు మరింత వేగం పుంజుకుంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని పార్టీల్లో అంతర్గత పోటీ మొదలైందన్న చర్చ కూడా వినిపిస్తోంది. తిరుమలగిరి మున్సిపాలిటీలో అభివృద్ధి,సంక్షమ పథకాల అమలు, మౌలిక వసతుల అంశాలు ఈ ఎన్నికల్లో ప్రధానంగా నిలవనున్నాయి. వీటిని ప్రజల ముందుకు తీసుకెళ్లేలా అభ్యర్థులు ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు.మొత్తానికి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు ముందే తిరుమలగిరి రాజకీయ రంగం కదలికలు ప్రారంభమయ్యాయి. రిజర్వేషన్ల ప్రకటనతోనే అసలైన పోరు తెరపైకి రానుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మున్సిపాలిటీ లోని మొత్తం 15 వార్డులు, ఓటర్లు సంఖ్య 15,455 కాగా, పురుషులు సంఖ్య 7638, స్త్రీల సంఖ్య 7817 మంది ఓటర్ల జాబితాను మున్సిపల్ అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఓటర్ల లిస్ట్ సవరణ బుధవారం చివరి తేదీ, ఈ నెల 10న కొత్త ఓటర్ లిస్ట్ వెలువడే అవకాశం ఉంది. ఈ నెల చివరి వరకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నదని పలువురు భావిస్తున్నారు. దీంతో మున్సిపాలిటీ లోని ప్రతివార్డులో అధికార కాంగ్రెస్పార్టీ నుండి ఇద్దరు,ముగ్గురు ఆశవా హులు బి ఫామ్ కోసం పోటీ పడనున్నారు. అయితే గతంలో గ్రామ పంచా యతీ ఎనికల్లో కాంగ్రెస్ రెబల్స్ ఎక్కువ మంది పోటీ చేశారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో రెబల్ అభ్యర్థులు లేకుండా చేయాలనీ స్థానిక ఎమ్మెల్యే భావిస్తున్నారు. అందుకు స్థానిక కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటిచర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి మరి.

## పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ



**చింతపల్లి మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పుట్ల శ్రీనివాస్ బుధవారం వి టి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని , కుర్మేడు పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.మందుల నిల్వలను,ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి. డా.వంశీకృష్ణ ,సూపర్వైజర్లు పద్మ, ఫారమసిస్ట్ మాస రవి, ఎంఎల్ హెచ్ పి శోభ, ఏఎన్ఎం .మార్త , ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పత్తి రైతులను కాపాడుటలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం



**మునుగోడు,మేజర్ న్యూస్:**పత్తి రైతులను కాపాడుటలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సర్పంచ్ల పోరం మునుగోడు మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న ఆరోపించారు. బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు నాణ్యత లోపం ఏర్పడిందన్నారు.ఈ పరిస్థితుల్లో పత్తి పంటను కొనుగోలు చేయాల్సిన కేంద్రప్రభుత్వం అనవసరమైన నిబంధనలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందనీ మండి పడ్డారు. ప్రారంభంలో ఎకరానికి 12 క్వింటాలు కొనుగోలు చేసిన ప్రభుత్వం ఏడు క్వింటాళ్లకే పరిమితం చేసి, అదీ స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే నాణ్యతగల పత్తిఅమ్ముడు పోవడం లేదన్నారు.దీంతో రిజెక్ట్ అయిన పత్తిని దళారులు కొనుగోలు చేసి, బినామీ రైతుల పేర్లతో అదే మిల్లుల్లో మళ్లీ అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు ఎకరానికి రూ.10,000 నష్టపరిహారం చెల్లించాలని, అలాగే రైతులకు రావాల్సిన రైతుబంధును తక్షణమేజమచేయాలని డిమాండ్చేశారు. మునుగోడు ప్రాంతంలో సన్న రకం ధాన్యం వేసిన రైతులు కూడా తీవ్ర నిరాశకు గురయ్యారని తెలిపారు. ఎక్కడా సన్నధాన్యం కొనుగోలు జరగక పోవడంతో దళారులు రూ.1,800ఉ2,000లకే కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. ఒక క్వింటాల్ పత్తి తీయుటకు రూ.1,500 – 2,000 వరకు ఖర్చవుతుంటే, ఇంత తక్కువ ధరలకు కొనుగోలు చేయడం ద్వారా దళారులు రైతులను నిండా ముంచుతు న్నారని పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యం విడిచిపెట్టి, దళారుల నుంచి రైతులను కాపాడుతూ రైతుకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవడమే మా లక్ష్యం



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** బాధిత కుటుంబాలను ఆదుకోవడమే మా లక్ష్యం అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు తెలిపారు. బుధవారం పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబ సభ్యులు అందిమళ్ల శేఖర్. ఏసమ్మ లను పరామర్శించి ఓదార్చి ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో ఉన్న కలంచర్ల వెంకన్న ను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులు బెల్లంకొండ అనుష. దేవులపల్లి సంగీత. ఇండ్ల నిర్మాణాలను పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ నాయకులు.. గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్. ముత్తినేని మట్టయ్య. నకిరేకంటి కేకే వెంకన్న.. వార్డు మెంబర్లు బొల్లెద్దు లావణ్య. నెమ్మాని సందీప్.గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ కంటి కృష్ణయ్య. మేకపోతుల మట్టయ్య. దేవులపల్లి అంజయ్య. లక్ష్మనారాయణ. మీసాల సైదులు. .బాదే శ్రీనివాస్. కళంచర్ల లింగయ్య. వీరబోయిన సై దులు.పాల్గొన్నారు.

# హలో కళాకారుడా.. చలో ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**

తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల చలో ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ బుధవారం తిరుమలగిరి అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఛలో ఇందిరపార్క్ కళాకారుల పోరు దీక్ష పోస్టర్ తెలంగాణ ఉద్యమ కళాకారులకు 33 జిల్లాల కళాకారులను ఏకం చేసి తెలంగాణ సాంస్కృతిక సారధిలో వెయ్యి ఉద్యోగాలను సాధించుకునే దిశగా అడుగులు వేయాలని అందుకు అందరూ కదిలి రావాలని కోరారు. సారథిలో ఉద్యోగ అవకాశం కోసం ఎదురుచూస్తూ 12 సంవత్సరాలుగా పేదరికంలో మగ్గుతూ ఉపాధి లేక ఉద్యోగం లేక కనీసం ఇల్లు లేని నిరుపేద కళాకారులు గత ప్రభుత్వ పెద్దలు చుట్టూ తిరిగి తిరిగి అసహనానికి గురై ఎన్నో సందర్భాలు ఎంతో మంది కళాకారులు ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న క్రమం లో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సారథ్యంలో అప్పుడు కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులుగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ని గాంధీ భవన్లో కలిసి మేము పడుతున్న బాధలు మా పేద కళాకారుల బతుకుతున్న గోస వివరించగా విని చలించి మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీకు న్యాయం చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చి మా విషయాన్ని 2023 ఎన్నికల మేనిఫెస్టోలో 96వ పేజీలో దాన్ని పెట్టించి మా అందరికీ ఒక ధైర్యాన్ని ఇచ్చారు. అదే స్ఫూర్తితో మా ఆటపాటలతో



ప్రజలతో మమేకమై గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం జరిగిందని, మన కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించిందని, కవులు కళాకారులు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ప్రతి ఒక్క జిల్లాలో పాట ద్వారా ఆట ద్వారా ప్రజాపాలనకు పట్టం కట్టడం జరిగిందని అన్నారు. కళాకారులూ అందరు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈకార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షలు పేరాల యాదగిరి, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్ , సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న , బి సి సంక్షమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షలు తన్నీరు రాంప్రభు , జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి బ్రహ్మం , తిరుమలగిరి పట్టణ అధ్యక్షలు ముద్దంగుల యాదగిరి , యాకన్న ముదిరాజ్ , తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకులకు నామినేటెడ్ పద్ధతిలో కాకుండా ఎన్నికలు నిర్వహించాలి



**బీబీనగర్,మేజర్న్యూస్:**తెలంగాణ ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిన పాలకులను నియమించడం ప్రజాస్వామ్య విరుద్ధం తక్షణమే ఎన్నికల నిర్వహించి నామినేటెడ్ నిర్ణయం వెనక్కి తీసుకోవాలిని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వామోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నామినేటెడ్ లో వచ్చేవారు రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తారు తప్ప రైతులకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండరని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికైన డైరెక్టర్లు చైర్మన్లు ఉంటే స్థానికంగా సలహాలను సూచనలు చేస్తారని ఎ గ్రామానికి డైరెక్టర్ ఆ గ్రామానికి అందుబాటులో ఉండి రైతుల సమస్యలను పరిష్కరించడానికి వీలు ఉంటుందని తెలిపారు.అదేవిధంగా ఎరువుల సమాచారం విత్తనాల సమాచారం వడ్ల సేకరణ సమాచారం ఎవరికి అవసరమైతే వారికి ఇచ్చే విధంగా సూచనలు చేస్తూ సహకార వ్యవస్థను బలోపేతం చేస్తారని అన్నారు.ప్రస్తుతం రైతుబంధు రాకపోవడం రైతు రుణం మాఫీ పూర్తిగా కాకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ముఖ్య మంత్రి వ్యవసాయ సహకార వ్యవస్థ రాజకీయ పునరావాస కేంద్రంగా మారకూడదని అన్నారు. నామినేటెడ్ పద్ధతిలో నియామకాలను మానుకొని రైతుల సంక్షమం కోసం కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.